ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6: ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

గొప్ప తగ్గింపు అమ్మకం
6 నుండి 20%
(1.7.74 నుండి 31.7.74 వరకు)
అన్ని రకాల వస్త్రాలపైన విచ్చేయండి
ఛోటాయ్ టేడింగ్ కంపెనీ
జాన్సీ పోస్ట్ ఆఫీసు ఎదుట, పత్తర్‌గట్టి, హైదరాబాద్
ఫోను : 41482

ఇబ్బంది లేకుండా మంచి సర్వీసుకు
వెంకటేశ్వర
రోలింగ్ షట్టర్స్
గిర్డ్ అండ్ పెంటోస్
తయారు చేయువారు
శ్రీ వెంకటేశ్వర రోలింగ్
షట్టర్స్ అండ్
ఇంజనీరింగ్ వర్క్స్
నెం 1 న్యూబోయిగూడ సికింద్రాబాద్.
ఫోన్ : 74878

సంపుటి : 14 సంచిక 283 • సికిందరాబాద్ 20—7—1974 శనివారం • 4 పేజీలు : 18 పైసలు

పెద్ద పరిశ్రమలకు అనుమతి ఇచ్చే ప్రత్యేకసంఘంఏర్పాటుకు యోచన

విజయవాడ-మద్రాస్ రైలుమార్గంవిద్యుదీకరణ పని నిలిపివేత

విధానసభలో సభ్యుల ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 19

విజయవాడ-మద్రాస్ రైలుమార్గం విద్యుదీకరణ పథకాన్ని హఠాత్తుగా నిలిపివేసి నష్టం వచ్చిన కాంట్రాక్టు నేడు విధానసభలో పలువురు సభ్యుల ఆందోళనకు దారితీశారు.

ఎన్ శ్రీనివాసులురెడ్డి (ఎస్ డి ఎఫ్) వంకాసత్యనారాయణ (కమ్యూ) ఈ అంశాన్ని సభ దృష్టికి తెచ్చారు

ఈ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి ఏమిటో పనిమానివేయడం నిజమైతే ప్రభుత్వం ఏమిచేయదలచుకున్నదో తెలియచేయాలని శ్రీనివాసులురెడ్డి కోరారు.

అదికాకుండ కొరతపేరు చెప్పి సిమెంటు తొలగించివేస్తున్నారని ఈ పథకాన్ని మానివేసే దాదాపు మూడువేలమందికి నిరుద్యోగం పాపిస్తుందని వంకాసత్యనారాయణ అన్నారు

మధ్యంతరపు ఇరిగేషన్ మంత్రి వి కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అదికారికంగా దీనివివరమైన ఎట్టి సమాచారం అందలేదని రైల్వేశాఖ నుండి బాసవ పరిస్థితి తెలుసుకొని సభవారికి నివేదించగలనని తెలిపారు

ఇది తీవ్రమైన అంశమని, ప్రభుత్వం వారు తక్షణం తీసుకుంటున్నదని వంకాసత్యనారాయణ ఆరోపించారు మంత్రి ఈ ఆరోపణను ఖండించారు ప్రభుత్వం ఈ విషయమై తప్పక తగుచర్యలు తీసుకోనగలదని ఆయన అన్నారు

స్పీకర్ పి వెంకటరెడ్డి బాసవ సమాధానాన్ని తెలుసుకొని సభకు తెలియచేయవలసినదిగా మంత్రిని కోరారు.

ప్రగడ కోటయ్య ప్రకటన

నిధులకొరత పేరుతో పి జయనాడ-గూడూరు రైల్వే విద్యుదీకరణ పథకాన్ని మానివేసినట్లు పత్రికలలో వచ్చిన సమాచారంపై విధానసభలో సభ్యులు ఎ పి సి సి. ప్రధాన కార్యదర్శి అయిన ప్రగడకోటయ్య తమ ఆందోళనను వ్యక్తం చేశారు

ఈ పాత్రకు ప్రస్తుత పరిస్థితి ఏమిటో పనిమానివేయడం నిజమైతే ప్రభుత్వం ఏమిచేయదలచుకున్నదో తెలియచేయాలని శ్రీనివాసులురెడ్డి కోరారు.

అదికాకుండ కొరతపేరు చెప్పి సిమెంటు తొలగించివేస్తున్నారని ఈ పథకాన్ని మానివేసే దాదాపు మూడువేలమందికి నిరుద్యోగం పాపిస్తుందని వంకాసత్యనారాయణ అన్నారు

మధ్యంతరపు ఇరిగేషన్ మంత్రి వి కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అదికారికంగా దీనివివరమైన ఎట్టి సమాచారం అందలేదని రైల్వేశాఖ నుండి బాసవ పరిస్థితి తెలుసుకొని సభవారికి నివేదించగలనని తెలిపారు

ఇది తీవ్రమైన అంశమని, ప్రభుత్వం వారు తక్షణం తీసుకుంటున్నదని వంకాసత్యనారాయణ ఆరోపించారు మంత్రి ఈ ఆరోపణను ఖండించారు ప్రభుత్వం ఈ విషయమై తప్పక తగుచర్యలు తీసుకోనగలదని ఆయన అన్నారు

స్పీకర్ పి వెంకటరెడ్డి బాసవ సమాధానాన్ని తెలుసుకొని సభకు తెలియచేయవలసినదిగా మంత్రిని కోరారు.

అసెంబ్లీలో జనిరెడ్డి ప్రకటన: పరిశ్రమల అభివృద్ధికి తీసుకొంటున్న చర్యల వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 19

పెద్ద పరిశ్రమలకు అనుమతి ఇచ్చే వ్యవహారాల నిర్వహణ కోసం రాష్ట్ర స్థాయిలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు పరిశ్రమల మంత్రి శ్రీ పి జనిరెడ్డి నేడు విధానసభలో ప్రకటించారు

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను పోత్సహించడంకోసం ఉద్దేశించిన పథకాలను త్వరితగతిన అమలుజరపడానికి వాటన్నింటిని ప్రభుత్వం సమీక్షిస్తుందని కూడా ఆయన తెలియజేశారు

పరిశ్రమల శాఖకు సంబంధించిన పద్దులను ప్రవేశపెడుతూ మంత్రి పైనివ్యయం చెప్పారు

ప్రభుత్వం గైకొంటున్న వివిధ చర్యల వల్ల రాబోయే సంవత్సరాలలో రాష్ట్ర పారిశ్రామిక రంగం ప్రోగ్రెస్ పెట్టుబడులను ఇతోధికంగా ఆకర్షించగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

పారిశ్రామిక కార్యకలాపాలలో ప్రభుత్వం ఇతోధికంగా పాలొంటున్నందువల్లను ప్రభుత్వ యాజమాన్యం కింది యూనిట్లు ప్రభుత్వం ఆర్థిక పెట్టుబడి పెట్టి యూనిట్ల సంఖ్య పెరుగుతున్నందువల్లను యూనిట్ల పని తీరుతున్నలను సమీక్షించి ఈ యూనిట్లకు సంబంధించిన వివరాలపై ప్రభుత్వానికి సంగ సలహాలు ఇవ్వడం కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పరిశ్రమల శాఖ యాజమాన్యం కింది యూనిట్ల పని తీరుతన్నలను సమీక్షించి తగు సలహాలు ఇస్తే సమీక్షించి సలహాలు ముందుకు పరిశ్రమల శాఖలో ఒక విభాగాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఇదివల నిర్ణయించిందని ఆయన అన్నారు

ఈ విభాగం ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి పర్యవేక్షణలో తన కింద పనిచేస్తుంది ఇందులో ఆర్థిక నిపుణులు, సాంకేతిక నిపుణులు ఉంటారు ప్రభుత్వ యాజమాన్యం కింది యూనిట్ల నిర్వహణను గురించి సక్రమంగా పరిశీలించి లాభ నిర్వహణను మెరుగుపరిచేవిధంగా సలహాలు ఇస్తారు

1973-74 సంవత్సరంలో 426 కోట్ల రూపాయల పెట్టుబడితో కూడిన 152 దరఖాస్తులను సాంకేతిక అభివృద్ధి వివరాల డైరెక్టర్ ద్వారా సిఫారసు చేసినట్టుఆయన తెలియజేసారు 1974 మార్చి నెలాఖరు నాటికి 68 దరఖాస్తులు కేంద్ర ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉన్నాయి 903 కోట్ల పెట్టుబడి అవసరమయ్యే ఈ పథకాలద్వారా 19,800 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి 1973-74లో రాష్ట్రంలోని వారి తామిక నేతలకు 161 కోట్ల వ్యయం కాగల 80 యూనిట్ల వినయంలో అనుమతి పత్రాలు ఇవ్వబడ్డాయి వీటిలో 16,500 మందికి ఉపాధి అవకాశాలు ఉన్నాయి.

కాకినాడలో ప్రైవేటు ఎరువుల కర్మాగారం త్వరగా నెలకొనేటట్టు ప్రభుత్వం పోత్సహిస్తున్నది రామగుండంలో బొగ్గును పనిముట్లుగా మార్చుకొనే సంస్థను, ఎరువుల ఫ్యాక్టరీలను ఏర్పాటుచేసేటట్టు కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తెలియజేసారు బాసిక్ సోడా, అమోనియా పరిశ్రమలు, చిన్నతరహా ఉక్కు కర్మాగారాలకు లైసెన్సులు మన ఊరు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు

కేంద్రసబ్సిడీ పథకం

కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకం అమలును గురించి శ్రీ జనిరెడ్డి ఇలా అన్నారు: "రాష్ట్రంలోని 6 వెనుకబడిన జిల్లాలయందు కొత్త పారిశ్రామిక యూనిట్లలో పెట్టే పెట్టుబడిపై సబ్సిడీ ఇవ్వడానికి ఆరు వెనుకబడిన జిల్లాలను ప్రకటించుటకై పతిపాదనలు పంపబడింది గా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది 6 రెవిన్యూ జిల్లాలను పూర్తిగా నూదించిన జిల్లాలు రాష్ట్రమందలి 21 పాంతాలలోనివి పెద్ద అభివృద్ధి వికాసకేంద్రాలు ఈ పథకం కింద పన్చేయుటకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సెలలో 6 ప్రాంతాలను సూచించింది ఆ విధంగా రాష్ట్రమందలి 14 వెనుకబడిన జిల్లాలకు గాను 12జిల్లాలు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన పథకం కిందికి పూర్తిగానో కొంతవరకుగానో వచ్చాయి 1978-74లో రాష్ట్రంలోని 90 యూనిట్లకు రూ 70 లక్షలకు పైగా కేంద్ర సబ్సిడీ మంజూరు చేసుకోబడింది

"కేంద్ర సబ్సిడీ పథకాలలో మరికొన్ని ప్రాంతాల నేర్పరి నిమిత్తం కాసర సభ్యులు నుండి సానిక సంస్థలనుండి విజ్ఞప్తులు అందుతూనే వున్నాయి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వానికి వ్రాసింది. ఏ రాష్ట్రంలో నైనా ఈ

మిగతా 2వ పేజీలో

సోయుజ్-14 యాత్రికులు భూమికి తిరిగిరాక

(మాస్కో, జూలై 19 యు పి ఐ)

అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న పరిశోధనా కేంద్రమైన సాల్యూట్ 4 నుండి సోయుజ్-14 యాత్రికులు నేడు సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు

రోదసిలో 30 రోజులు నౌకలను నిర్వహించడంలో సోవియట్ యూనియన్ ఈ ప్రయోగంతో తొలిదశను పూర్తిచేయగలిగింది

సోయుజ్ రోదసీ యాత్రికులైన పావెల్ అర్తనోవ్, లియోనిడ్ బ్రికోవ్ అనే ఇద్దరు వ్యోమగాములు 'సాల్యూట్-4'లోనే గడిపారు మొత్తం 16 రోజులు పాటు వారు అంతరిక్షంలో గడిపారు

వచ్చే సంవత్సరం జూలైలో అమెరికా సోవియట్ రోదసీ నౌకలను అంతరిక్షంలో అనుసంధానపరిచే ప్రయోగం వల్ల ఈ ప్రయోగం తోడ్పడగలదు

అబ్దుల్లాతో చర్చలకు రాగ నేడు శ్రీనగర్ పయనం

న్యూఢిల్లి, జూలై 19 (పి టి ఐ)

కాశ్మీర్ పరిస్థితిపై చర్చించేందుకు శ్రీ వి పి నాయక్ ప్రధాని ఇందిరాగాంధీతో చర్చలు జరపాలని నేడు ఢిల్లీకి అబ్దుల్లాతో సహా పక్షనాయకులు పెక్కురు ఢిల్లీ చేరుకున్నారు. వీరంతా అప్రకటిత కేంద్ర శ్రీనగర్ వెళుతున్నారు.

శ్రీనగర్‌నుండి అదివారం వాయిదాల్లో తిరిగివస్తున్న పోలీసువారు ఆ రాష్ట్ర పర్యటన కొనసాగించగలరని భావిస్తున్నారు.

ఒకవైపు ఉద్యోగులు ఆందోళనచేస్తుండగా, కాశ్మీర్ పరిస్థితిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుండగా షేక్ అబ్దుల్లాతో చర్చించేందుకు ఆయన ఢిల్లీ నుండి శ్రీనగర్ వెళ్లి నాగకుడ వహించి నేడు ముఖ్య విశ్రాంతారు.

రాష్ట్రపతి పదవికి ఎన్నిక : ఫక్రుద్దీన్ తరపున నామినేషన్ దాఖలు

న్యూఢిల్లి జూలై 19 పి టి ఐ

రాష్ట్రపతి పదవికి ఆరగనున్న ఎన్నికలో శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ ఆరవసారి నేడు నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు పదవి ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ దయాళ్ శర్మ, మరి కొన్నిమంది అధికార కాంగ్రెస్ నాయకులూ ఆయన పేరు ప్రతిపాదించారు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మ స్థానంలో న్యాయశాఖ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ టి ఎస్ వెంకట్రాక్ ఆ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

నామినేషన్ సమర్పణకు అఖరు రోజయిన జూలై 20వ తేదీలోగా శ్రీ ఫక్రుద్దీన్ తరపున మరి మూడు నామినేషన్ పత్రాలు దాఖలు కావలసి శ్రీ శర్మతోపాటు రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు వెళ్ళిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రఘురామయ్య, ఓస్ మెహతా ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ చెప్పారు

రాష్ట్రపతి పదవికి జరగనున్న ఎన్నికలో పరిపక్వ పార్టీలు ఇంకా తమ అభ్యర్థిని నిర్ణయించుకోలేదు దానికోసం ఈనెల 22వ తేదీన అపార్టీల నాయకులు సమావేశం కానున్నారు.

కమ్యూనిస్టేతర పార్టీల నాయకులు జరిపిన సమావేశమునపుడు శ్రీ ఎమ్ సి లాగా, హిందాయతుల్లా పేర్లు పరిశీలనకు వచ్చాయి

ఎన్నికైన పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులకు ఈ ఎన్నికలో వోటువేసే హక్కు ఉంటుంది. వారిలో 60 శాతానికి పైగా వోట్లు కాంగ్రెస్‌కు లభించేవి

శ్రీ ఫక్రుద్దీన్ పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ నాయకులలో శ్రీయుతులు జగజీవన్‌రామ్, వై బి చవాన్, ఉమాశంకర్ దీక్షిత్, సి సుబ్రహ్మణ్యం స్వరణ్ సింగ్ త్రిపాఠి (ఆరుగు కేబినేట్ మంత్రులు), వి పి నాయక్ ఎస్ ఎన్ కే పి సి సీతి ముఖ్యమంత్రులు ఉన్నారు

శ్రీ డి పి ధర్ మాట్లాడుతూ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ

నెల్లిమర్ల జూట్ మిల్లు బాకాట్ తొలగింపునకై అసెంబ్లీలో విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 19

నెల్లిమర్ల జూట్ మిల్లులో బాకాట్ తొలగించి వివయాన్ని ఆ ప్రాంతంలో మామూలు పరిస్థితులు నెలకొల్పిన తరువాత పరిశీలిస్తామని కార్మికమంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాస్ నేడు విధానసభలో చెప్పారు

శ్రీ పద్మనాభరాజు పర్యవేక్షణ 8412వ నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావనకు తీసుకురాగా ఒక ప్రకటనలోనూ మంత్రి అలా చెప్పారు

ఈ ప్రాంతంలో పరిస్థితి ఇప్పుడు మామూలుగానే ఉన్నదని తాను భావిస్తున్నానని మంత్రి అన్నారు (ఈనెల 10వ తేదీన నెల్లిమర్ల జూట్ మిల్లువద్ద పోలీసు కాల్పులలో నలుగురు కార్మికులు మరణించిన విషయం, లేబర్ ఆఫీసర్ మాట్లాడిన విషయం పాఠకులకు విదితమే)

మరణించిన లేబర్ ఆఫీసర్ కుటుంబానికి, నలుగురు కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికసహాయం మంజూరుచేయాలని శ్రీ రాజు కోరారు బాకాట్‌వల్ల అనేక మంది కార్మికులు ఇబ్బందికి గురవుతున్నారనికూడా ఆయన అన్నారు

బీహార్ ఉద్యమంపై జయప్రకాశ్ పునరాలోచించుకోవాలని సలహా

ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని ప్రారంభిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రసంగం

న్యూఢిల్లి జూలై 19 పి టి ఐ

బీహార్‌లో తాను ఏమి చేస్తున్నదీ ఆయన పట్నాయక్ ఒక తరువాత, అలా అలా చదువుకోవాలని ఆయన హెచ్చరించిన ఉద్యమం వల్ల అభివృద్ధి నిరోధకులు అశాంతి నిల్వదారులు పెట్టుబడి దారులు లాభం పొందుచున్నారని ఆ స్వార్థ శక్తులు ముప్పేట నుండి ఆయన పక్షాలపై పడాలని కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ నేడు కోరారు

ఎ ఐ సి సి మూడు రోజుల సమావేశాన్ని నేడు ఆర్కిడ్ పారంభిస్తూ సర్వోదయ లక్ష్యకుడు జయ ప్రకాశ్ ఒక మాట తమ ఉద్యమాన్ని పరిశీలించాలని కోరుతున్నామని, ప్రధానంగా అదాన్య వినోబా భావేతో చర్చల అనంతరం ఆయన కొత్త మార్గం ఉద్యమాన్ని గురించి ఆలోచించుకోవడం అవసరమే అన్నారు

జయ ప్రకాశ్ ఉద్యమం వెనుకటి శక్తులని తీవ్రంగా విమర్శిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు, వారికి ప్రజాస్వామ్యంలోనూ లేక సెక్యులరిజంలో కానీ విశ్వాసం లేదని ఈ ఉద్యమాన్ని ప్రధానంగా బలపరుస్తున్నది జనసంఘం, ఆర్ ఎస్.ఎస్ అని అన్నారు.

డాక్టర్ శర్మ పనంగం వాత పరిస్థితి ఘనతాపం పాలు అంలోనే సత్యుదిలుపుచేసి పెట్టారు అప్పుడప్పుడు కాంగ్రెస్ అధ్యక్షులు చేసిన పనంగంలో ఆయ ప్రకాశ్‌ను అయన ఉద్యమాన్ని పరిస్థితికు తెచ్చారు కొందరు దేశంలో వాతావరణాన్ని కల్మషం చేయదలచి యదార్థమో కాదో నిర్ధారించుకోకుండానే అవినీతి ఆరోపణలను వరాలు లేస్తున్నారని, ఇది పత్రికలలో శ్రీమతి నందినీ శతపతి ఇవ్వ ఎన్నికలో నలుబది లక్షల రూపాయల ఖర్చు చేశారని. ఐదువేల రూపాయలకు ఒకటి చొప్పున రిలీలో లైసెన్సులను విక్రయించారని, మంత్రులకు రోజుకు వెయ్యి రూపాయల చొప్పున ఇచ్చారని దుష్ప్రచారం చేస్తున్నారని సర్వోదయ నాయకుడు దృష్టిలో ఉంచుకొని డాక్టర్ శర్మ ఆరోపించారు ఇట్టి దుష్ప్రచారాన్ని చేసేవారు వాతావరణాన్ని కల్మషం చేసేవారు దేశానికి ద్రోహం చేస్తున్నారని కాంగ్రెస్ వాదులుదేశం నలుమూలలకు వెళ్ళి ప్రజలకు చెప్పాలని, సమర్థించనే సమస్యలను వివరించి చెప్పాలని కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు

కాంగ్రెస్ ముందటినుండి అవినీతి నిర్మూలనకు కృషి చేయనే ఉన్నదని 1972 ఎన్నికలలో టికెట్లివ్వడానికి 68 మంది రాష్ట్ర మంత్రులకు కాంగ్రెస్ టికెట్లు ఇవ్వలేదని 1974లోకూడా పలువురు మంత్రులకు తిరిగి ఎన్నికవడానికి అనుమతి ఇవ్వలేదని డాక్టర్ శర్మ తెలిపారు 1972లో చేసిన అర్థంతి పనంగంలో డాక్టర్ శర్మ అవినీతి నిర్మూలనకై కాంగ్రెస్ సభ్యులు కృషిచేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తిచేశారు ఇటీవల ముగుసు కేంద్రమంత్రులున్నారణ్ సి గ్. సి సుబ్రహ్మణ్యం పాటీ. ఆర్ గోఖలేతో పార్టీ సభ్యులపై వచ్చే అవినీతి ఆరోపణల విచారణకు కమిటీని వేశారు

1978 ఎన్నికల ఎన్నికలు దూరంగాలేవని అవకాశం దొరికినప్పుడల్లా మరికొందరు లను రద్దుగొట్టి వారిని కక్షిలను తిప్పి పెడతారు కాంగ్రెస్ శర్మ పార్టీ సభ్యులను హెచ్చరించారు

పార్టీలు ఎన్నికలలో చేయదలచేమార్పులను పరిశీలించేందుకు కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ వ్యవహారాలు చూసే పరిశీలకులు పార్టీలో పాటించకుండా చేయాలని అన్నారు.

పార్టీ నిబంధనావళిలో సవరణలు చేయదలచుకోకపోతే ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టతలను పరిష్కరించేందుకు పంచాయితీ రంగం పరిశ్రమలు ఆర్థిక శాఖలకోసం ధరలు పెంచుకుండా తగుకట్టుదిటాలుచేయవలసిన అవసరతకలదని కాంగ్రెస్ అధ్యక్షులు తమ పనంగంలో అని పాత్రపడినారు

నేడు ఉన్నతంగా తీవ్రంగా ఆర్థిక క్లిష్టతలు ఎన్నడూ లేవని పంచాయితీరంగం లాభాలను గట్టిగా కంట్రోల్‌చేయాలని అని అనవసరంగా అవినీతి పదార్థాలను నిరోధిస్తూంగా అక్కడ చేయాలని పజల ఇబ్బందులకు తీసుకోవలసిన చర్యలను ప్రత్యేకంగా చూస్తున్నాయని ఆయన అన్నారు

పార్టీరహిత సంస్థలు అనుసరించారు మిగతా 2వ పేజీలో

జైనాన్యాయ్ వ్యవస్థకు వ్యతిరేకంగా కుట్ర

పతాకావిష్కరణచేస్తూ కాంగ్రెస్ అధ్యక్షునిహెచ్చరిక

న్యూఢిల్లి జూలై 19 పి టి ఐ)

మనదేశాన్ని పజాస్వామ్య పథంనుండి తప్పించడానికి కుట్ర జరుగుతున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ నేడు ఆరోపించారు

ఎ ఐ సి సి సమావేశాల సందర్భంగా పతాకావిష్కరణచేస్తూ ఆయన పై విధంగా ఆరోపించారు ఆందోళనలు, హింసా చర్యలకు తావివడంద్వారా, అభివృద్ధి నిరోధక శక్తులు, తాత్కాలికాధికారులు ప్రజాస్వామ్య వ్యవస్థకు పాటుపడుతున్నారని ఆయన విమర్శించారు

రాష్ట్ర విధానసభల రద్దుకు, లోక సభ సభ్యుల రాజీనామాకు సాగుతున్న ఆందోళనలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు ఈ ఆందోళనలలో యువశక్తిని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సవాళ్లను ఎదుర్కోవడం కాంగ్రెస్‌వాదులందరి విధ్యుక్త ధర్మమని ఆయన అన్నారు

ప్రస్తుత సమస్యను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ వెనుకంజవేయలేదు ప్రజల అభిమతానికి అనుకూలంగా పార్టీ మనుగడ సాగించవలసి ఉన్నదని డాక్టర్ శర్మ పేర్కొన్నారు

అశాంతిక్కడా కాస్త బిగేడ్‌లు కలిసాయి పీలతో కాంగ్రెస్ సంస్థకు ఎట్టి సంబంధంలేదు సీబాదశ్ మాతమేపార్టీకి అనుబంధంగా ఉన్న స్వచ్ఛంద సంస్థ అని కాంగ్రెస్ అధ్యక్షుడు స్పష్టీకరించారు.

కేబరేనృత్యం అసభ్యం కాదని హైకోర్టు తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 19

కేబరే నృత్యాలు మామూలుగా అనుకుంటున్నట్టుగా నీతి బాహ్యమైనవి అసభ్యమైనవి అశ్లీలమైనవేమీకావని హైకోర్టు పదవీ న్యాయమూర్తి శ్రీ ఎస్. జిబిల్ రెడ్డి న్యాయమూర్తి పి శ్రీరాములు అభిప్రాయపడారు. రాష్ట్ర ప్రభుత్వం చాలు చేసిన ఒకరిట్ పరిశీలనను న్యాయమూర్తులు తోసివుచ్చుతూ ప్రజాసంక్షేమంకోసము చట్టరీత్యా నిషేధించేవరకు ఈ నృత్యాలను నిరోధించడంగానీ, నిషేధించడంగానీ తగదని తీర్పు చెప్పారు

నగరంలో కేబరే నృత్యాలు పదర్శించే క్యాబరిట్, శ్రీ ఏసిసి హోటళ్ళ యజమానులు తొలుత ఈ నృత్యాలు కొనసాగించడానికి అనుమతి నిరాకరించారు నగర పోలీసు కమిషనర్ జారీచేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ రిట్ పిటిషనులు దాఖలు చేసుకోగా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె మాధవరెడ్డి హోటల్ యజమానుల వాదనతో ఏకీభవించి పోలీసు కమిషనర్ ఉత్తర్వును రద్దు చేసారు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తేసిన అపీలును తిరిగి ప్రధానన్యాయమూర్తి శ్రీ ఓబుల్‌రెడ్డి న్యాయమూర్తి శ్రీ పి శ్రీరాములతోకూడిన బెంచ్ పరిశీలించింది

పోలీసుకమిషనర్ దాఖలుచేసిన సమాధానపత్రంలో తాను లేగడ గెకొన్న వర్తకాన్ని సమర్థిస్తూ ఈ హోటళ్లలో పండు వయసులోఉన్న యువతులు తమ ఒంటిపై ఉన్న దుస్తులను ఒక్కొక్కటిగా తీసివేస్తూ తమశరీరాంగాలను బాహ్య అసభ్యంగా జుగుప్సాకరంగా ప్రదర్శిస్తారనీ ఈ నృత్యాలు చట్టం అనుమతించేవికావనీ వాదించారు

తొలుత జారీచేసిన ఉత్తర్వులో ఈ వాదాలను పేర్కొనలేదు కాబట్టి ఇప్పుడు సమాధానపత్రం కౌంటర్ అఫిడవిట్‌లో ఈ వాదనను చేర్చడానికి వీలులేదని తోసి అని పాయపడింది

ఒకప్రతి తమమూలేని నృత్యాలనీ దేశీవిదేశీ మద్యాల సేవించడం వల్ల నిషేధించినవి కావనీ ఈ హోటళ్ళలో ప్రదర్శించే కేబరే నృత్యాలలో ఒకప్రతి తమమూ లేదని రుజువుచేసే పాత్యాధారాలేవీ తోడుకు మాపలేదని హైకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు

కమిషనర్ చర్య ఏకపక్షమైనదని ఇప్పుడు పేర్కొంటూనే తిరిగి చట్టరీత్యా ఈ నృత్యాలపై చర్యతీసుకొనే అవకాశం ఉందనే ఉన్నదనికూడా న్యాయమూర్తులు ప్రకటించారు

పార్టీ నియమావళికి సవరణలపై చర్చ

సాంప్రదాయిక నియమాలపట్ల ఎ ఐ.సి.సి లో పలువురి వ్యతిరేకత

న్యూఢిల్లి, జూలై 19 పిటిఐ)

పార్టీ నియమావళికి సవరణలపై ఎ.ఐ.సి.సి సమావేశాల సందర్భంగా నేడు పదిగంటల పాటు సాగిన చర్చలో తరాల మధ్య అంతరాలు, విలువలలో మార్పు వ్యక్తమయాయి

కాంగ్రెస్ కియాశీల సభ్యులు విధిగా ఖద్దరు ధరించాలనీ, మద్య పానీయాలు సేవించరాదనీ నిర్మాణాత్మక కార్యక్రమాలలో పాల్గొనడం శిక్షణ పొందాలన్న నిబంధనల గురించి లోలోపల సాగుతూ వచ్చిన వివాదం ఇప్పుడు పత్రికలలో పెకిలివచ్చింది. చర్చ నేడు పూర్తి కాలేదు

చర్చలో పాల్గొన్న సభ్యులు మందికిపైగా వక్తలు వర్కింగ్ కమిటీ, కేంద్ర పార్లమెంటరీబోర్డు వంటి ఉన్నత సంస్థలకు సభ్యులను నియమించిన పద్ధతిని విశేషంగా విమర్శించారు

కియాశీల సభ్యత్వానికి విధిగా ఖద్దరు ధరణ, మద్య పానీయాలకు దూరంగా ఉండాలనే నిబంధనలను కొనసాగించాలనీ వృద్ధ సభ్యులు పలువురు తోటించారు. అలాగే యువసభ్యులు వ్యతిరేకిస్తూ పాటించని అట్టి నిబంధనలను తుడిచివేయాలని వాదించారు

ఎ ఐ సి సి సమావేశం ఇప్పుడున్న మవల శిరీ ఆనందోపయమ్‌లో ఉదయం సమావేశం జరిగినంతో కిక్కిరిసిపోయింది కాగా మధ్యాహ్న సమావేశంలో మరల పలువురు ఉన్నారు. సాయంత్రం పసుగంటకు దాటిన అధ్యక్షుడు పిలిచిన స్థలంలో పలువురు హాజరుగా లేరు

నర్మదాలో కిరిజిలు తారు చేసిన నవరణలను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవదత్తయాదవ్ ఎ ఐ సి సి. సమావేశంలో ప్రతిపాదించారు.

పాకిస్తాన్ వైఖరిలో మార్పులేని స్థితి

న్యూఢిల్లి, జూలై 19 (పి టి ఐ)

భారత వ్యతిరేక వైఖరి విషయం కాశ్మీరుతో, కొంత సహేతుకమైన వైఖరి పదర్శించదలచిన్నట్లు కనిపించినా, పాకిస్తాన్ వైఖరిలో గణనీయమైన మార్పులేదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు

సంబంధాల మెరుగుదలపై చర్చల ప్రారంభించడానికి వరతులు పెట్టేందుకు పాకిస్తాన్ యత్నిస్తున్నదని వారు అన్నారు

చర్చలు పారంభించడానికి ముందు అణ్యాయుధాలకు పమాదం ఉండదనే హామీ ఇవ్వాలని పాకిస్తాన్ వరతు పెట్టింది. అణ్యాయుధ రాజ్యపటేలే అ వరతు ఇవ్వగలదు తప్ప, అణు శక్తి సంతియత పయోగాలకు ఉపయోగించుకునే ఇండియా ఆవిధంగా హామీ ఇవ్వే అవకాశంలేదని వారు భావిస్తున్నారు

జంషెడ్ పూర్‌లో ప్రశాంత పరిస్థితి

పాట్నా, జూలై 19 (పి.టి.ఐ)

నిన్న కిలోలాలు జరిగిన జమ్‌షెడ్ పూర్ బేగుసరాయ్ పట్టణాలలో నేడు పరిస్థితి పశాంతంగా ఉన్నట్టు అక్కడ అధికార వర్గాలకు సమాచారం అందినది

రాత్రిలో పరిశీలకు వెళ్ళే విద్యార్థులను అడ్డగించడానికి యత్నించిన విద్యార్థులను లాఠీచార్జీచేసి పోలీసులు చెదర గొట్టారు ఇరవై మందిని అరెస్టుచేసారు ఈ విధంగా ఇతరులను అడ్డగించిన ఆరోపణలపై దర్యాప్తుగా రేపటిలో నలుగురు విద్యార్థులు బేగుసరాయ్ గయ, పాట్నా మూడుచోట్ల ఒక్కొక్కరు చొప్పున ముగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసారు

గయ పట్టణ లో నిన్న రాత్రి గౌతమ బుద్ధ నుకాలా కళాశాలపై ఎవరో అజ్ఞాత వ్యక్తులు బాంబులేశారు.

గయలో అన్ని కాలేజీలలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు

రంగారావు మృతిపట్ల ముఖ్యమంత్రి సంతాపం

న్యూఢిల్లి జూలై 19 పి టి ఐ

సుప్రసిద్ధ సినీనటుడు శ్రీ ఎస్ వి రంగారావు మృతిపట్ల ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు సంతాపం వ్యక్తంచేసారు శ్రీ రంగారావు బహుముఖ సజ్ఞాశాలి కనుక ఉన్నే. ఆయన వ్యక్తిత్వం మంచి సినిమా ర

పంచాంగం

శనివారం, జూలై 20

స్వస్తిశ్రీ దుందుభినామ సంవత్సర శ్రావణశుక్ల పాడ్యమి మధ్యాహ్నం గం. 1.46 నిల వరకు తదుపరి విదియ పూర్వమి. మధ్యాహ్నం గం. 3.14 నిల వరకు తర్వాత ఆశ్లేష. వర్జ్యం గం. 2.28 నిల నుండి గం. 3.58 నిల వరకు

ఉదయ మధ్యాహ్న సమయముల శుభకార్యములకూ శుభము కాదు ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నముల గృహప్రవేశములందుమాత్రము శుభఫలితముల నీయజాలదు

సాయంకాలము వ్యాపారపు ఒప్పందములకూ బహిరంగసభలకూ శుభము కాదు

వ్యాపారరంగం:- పండి బంగారములు స్టాకులు, షేరు యధాతథముగా నుండును మానెలు, మానెగింజల, ధర తగ్గును పత్తి, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం, జూలై 20

సమస్యచుట్టూ ప్రదక్షిణ

ద్రవ్యోల్బణ సమస్యను బాగా ముదిరిపోయేవరకు నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వం నిన్న మొన్న హఠాత్తుగా మేల్కొని వరసగా మూడు ఆర్డినెన్సులు జారీచేసింది:- కంపెనీల డివిడెండ్లపంపకాలకు సంబంధించిన ఆర్డినెన్సు మినహాయిస్తే తక్కినవి రెండూ నికరాదాయ వర్గాల వారినీ, వేతనాల వర్గాలవారినీ, బాధపడుతాయి:- అంతకుమించి ఫలితాలు హీనం:- ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి మూడు ఆర్డినెన్సులూ ఎందుకూ కొరగావు:- ఒక ఆర్డినెన్సుద్వారా వేతనాలవారి భారీ కడుపుభత్యాన్ని, జీతం పెంపుదలను, ప్రభుత్వం స్తంభింపజేసింది:- అది చాలక గోరుచుట్టుపై రోకటిపోటు అన్నట్టు మూడవ ఆర్డినెన్సుద్వారా నిర్బంధ డిపాజిట్లు అనే పద్ధతి ప్రవేశ పెట్టింది:- సంవత్సరానికి 15 వేల రూపాయల పైనున్న ఆదాయాల వారికే అదివర్తించే మాట వాస్తవం:- అందులోకి వేతనాల వాళ్లుకూడా వస్తారు:- రూపాయి కొనుగోలుశక్తి ప్రతి నిమిషమూ క్షీణిస్తున్న తరుణంలో, ధరలు మండిపోతున్న సమయంలో, సాలీనా 15 వేల రూపాయలనేది కుబేర సంపద కాకపోయినా దానివల్ల ద్రవ్యోల్బణం తిరుగుముఖం పడుతుందా అంటే అదీలేదు:- మధ్యతరగతి ప్రజల జీవితాన్ని మరింత దుర్భరం చేయడం తప్ప ఈ ఆర్డినెన్సులు సాధించేది పూజ్యం:- ఈ విషయాన్నే మొన్న ఢిల్లీలో సమావేశమైన ప్రగతి కాంగ్రెస్ నాయకుల సదస్సు అంగీకరించింది:- రెండు రోజులపాటు జరిగిన సదస్సుకు కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీచంద్రజిత్ యాదవ్ అధ్యక్షత వహించారు:- నేటి ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఈ మూడు ఆర్డినెన్సులకు మాత్రమే శక్తిచాలదనీ, ఇంకా కఠినమైన చర్యలు అవసరమనీ సదస్సు వారు తీర్మానించారు:- పెక్కుమంది కాంగ్రెస్ పార్లమెంటుసభ్యులుకూడా అందులో పాల్గొనడం గమనించదగినది:- నేటి సంక్షోభానికి దారితీసిన మూల కారణాలను పసిగట్టి క్షేత్రస్థాయిగా పెట్టాలని సదస్సువారు స్పష్టంగా ప్రకటించారు:- కేంద్రప్రభుత్వం ఏదైనా చేస్తుందికాని మూల వ్యాధికి మందువేసే ఉద్దేశ్యం మాత్రం దానికులేదు యదార్థాన్ని ముఖాముఖి ఎదుర్కొని అవసరచర్యలు తీసుకోవడాని కేంద్రం విముఖత చూపుతున్నది:- ప్రజల్ని మభ్యపెట్టడానికి మాత్రం ఎందుకూ కొరగాని ఆర్డినెన్సులను ప్రయోగిస్తున్నది:- వాటివల్ల మధ్యతరగతి మొత్తం నలిగిపోతుంది:- మధ్యతరగతి వెన్నెముక విరగగొట్టడానికి కేంద్రం కంకణం కట్టుకుంది:- కుబేర సంపదను తలదన్నిన సంపద ఆర్జిస్తున్న అత్యున్నత ధనికవర్గాల జోలికి కేంద్రం యింతవరకూ పోలేదు ముమ్ముందు పోతుందన్న ఆశకూడాలేదు - దోపిడీ వర్గాలకు అంతులేని స్వేచ్ఛనిచ్చి పరిమిత ఆదాయ వర్గాలవారిని వేధిస్తున్నది:- దవోల్బణ బాధనుండి సామాన్యుడిని విముక్తి చేస్తామంటున్న ప్రభుత్వం ఆచరణలో సామాన్యుడినే మరింత పీల్చి పిప్పి చేస్తున్నది.

జాతీయ ఆర్థిక వ్యవస్థలో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న నల్లధనాన్ని బయటకు రప్పించడానికి యింతవరకూ ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు:- మొన్నటి కాంగ్రెసు నాయకుల సదస్సులో కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్‌గారే సాక్షాత్తు ఒక మాట అన్నారు:- నల్లధనం బెడదను, విదేశాల నుండి దొంగచాటుగా జరిగే సరుకుల దిగుమతులనూ ముఖాముఖి ఎదుర్కొని రెండింటినీ పరిహరిస్తే తప్ప ద్రవోల్బణాన్ని అరికట్టడం అసాధ్యమని గణేశ్‌గారన్నారు:- వ్యవసాయ రంగంలో సంపన్న భూస్వాముల నుండి అదనపు ధనాన్ని రాబట్టాలన్నారు:- యింతవరకూ సంపన్న భూస్వాములు అదనపు వనరుల సమర్పణను విజయవంతంగా వ్యతిరేకించ గల్గుతున్నారు:- పాత వ్యవస్థలో వాళ్లకున్న అపారమైన పలుకుబడిని వినియోగించుకొని తమ సంపద అపారంగా పెంచుకుంటున్నారని మంత్రిగారే విమర్శించారు:- రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వాల మీద భూస్వామ్య వర్గాల ప్రాబల్యం అధికంగా ఉంది:- అంతకంటె పైస్థాయి పాలకవర్గంమీద ధనిక పారిశ్రామిక యజమానుల ప్రాబల్యం విపరీతంగా ఉంది:- ఆరెండు వర్గాల ఒత్తిడులకూ లొంగిపోతున్న పాలకవర్గాలవారు ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారని ఆశించడం వృధా:- మూడు ఆర్డినెన్సులద్వారా ద్రవ్యరంగంలో 5 వందల కోట్లు రూపాయలు స్తంభించి పోతాయని ప్రభుత్వం అంటున్నది:- ప్రభుత్వ అంచనాలు సరికావని ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్తలు ప్రమాదాలతో సహా రుజువు చేశారు:- ఒకవేళ మాటవరసకు ప్రభుత్వ అంచనా సరియైనదే అనుకున్నా దేశంలో చెలామణిలో ఉన్న మొత్తం కరెన్సీలో (నల్లధనంతోకలిపి) అది సముద్రంలో నీటి బిందువు వంటిది. మొత్తం కరెన్సీలో కనీసం 30 శాతాన్ని ఉపసంహరిస్తేగాని కుతకుత ఉడుకుతున్న ద్రవ్యోల్బణం చల్లారదని ఆర్థిక శాస్త్రజ్ఞులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

ద్రవ్యోల్బణాన్ని విజయవంతంగా ఎదుర్కొవాలంటె "డిమానెటైజేషన్" తప్ప వేరే మార్గంలేదు:- యిప్పటికే కాలాతీతమైంది:- నల్లధనాన్ని అపారంగా ఆర్జించిన వాళ్లు దాన్ని యిప్పుడు సరుకుల రూపంలోకి మార్చుకుంటున్నారు:- పారిశ్రామిక వస్తువులనుండి వ్యవసాయ ఉత్పత్తులదాకా ఏది పడితేదాన్ని భారీగా కొనుగోలుచేసి చీకటి గుహల్లో దాచేస్తున్నారు:- వంద రూపాయల నోట్లను చిన్ననోట్లలోకి మార్చుకుంటున్నారు:- త్వరలోనే రూపాయినోట్లకూ ఐదు రూపాయలనోట్లకూ తీవ్రమైన కొరత రావచ్చు:- జాతీయ ఆర్థిక వ్యవస్థ రక్తనాళాలలో నల్లధనం అనే చెడురక్తం భారీగా ప్రవహిస్తూ తీవ్రమైన రుగ్మతను తెచ్చిపెట్టింది:- మొత్తం వ్యవస్థ యివ్వాళ మంచాన పడింది:- అది తిరిగి కోలుకోవాలంటే "డిమానెటైజేషన్" ప్రయోగం తప్ప మరొక మార్గంలేదు:- అయితే సమస్యను పరిష్కరించడానికి యిష్టంలేని పాలకులు సమస్యచుట్టూ ప్రదక్షిణలుచేస్తూ ఆర్డినెన్సులనే శుష్క మంత్రాలు వల్లిస్తున్నారు.

జయప్రకాశ్‌కు సలహా

(1వ పేజీ తరువాయి)

అభివృద్ధి నిరోధక శక్తులకు పనిముట్టుగా ఉపయోగ పడుతున్నారని వారు తమపై హింస అరాచకత్వంవల్ల దేశంలో విప్లవం రాబోదని జాతి అభివృద్ధికై జరుగుతున్న కృషికి అమూలం ఏర్పడగలదని కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు

పార్టీరహిత ప్రజాస్వామ్యమనే నినాదం ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసేదని, అన్ని ప్రజాస్వామిక పక్షాలతోకూడుకున్న జాతీయ ప్రభుత్వం ఏర్పాటవాలనే నినాదం భారత దేశంలో సంప్రన్నుల నియంతృత్వాన్ని ఏర్పరచేదని ఆయన వ్యాఖ్యానించారు

గుజరాత్, బీహార్‌లోని సంఘటనలను పస్తావిసూ కుహనా గాంధేయులు, మతోన్మాదులు, బూటకపు సోషలిస్టులు, వామపక్షతీవ్రవాదుల కలయిక అనేది గుజరాత్‌లో హింసను అరాచకాన్నే లేవదీసినదని కాంగ్రెస్ సంస్థలోని బలహీనతలు ప్రజాస్వామిక శక్తులలోని దౌర్బల్యాలు విపరీత ఫలితాలకు దోహద మిస్తాయని శంకర్ దయాళ్‌శర్మ అన్నారు.

బీహార్‌లో కాంగ్రెస్ ఇతర ప్రజాస్వామిక శక్తులు, అభివృద్ధి నిరోధక శక్తులను ఎదుర్కొని వాటి విజృంభణను నిరోధించగలిగాయని ఇకనా వాటి ప్రమాదం తగ్గలేదని దాదర్ శర్మ సూచించారు

గుజరాత్‌లో మితవాదఅభివృద్ధి నిరోధకుల విజృంభణ, బీహార్‌లో ఉద్యమం, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఇబ్బందులను సృష్టించడానికి జరిగిన ప్రయత్నాలు జాతీయ స్థాయిలో ఆందోళనను లేవదీయడానికి జరుగుతున్న ప్రయత్నాలను నిర్మూలించడానికి అవి ప్రమాదకరమైనవనీ అయన అన్నారు లక్ష్యసాధనలో ఎదురవుతున్న ఈ ప్రమాదాలను కలసికట్టుగా ఎదుర్కొనాలని వారి సభ్యులను ఇతర ప్రజాస్వామ్య వాదులను కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు

కాంగ్రెస్‌లోకల లోపాలను తొలగించి సంచలనాత్మకమైన సంస్థగా చేయవలసిన అవసరం కలదని పార్టీ నిబంధనావళికి సవరణలను ఈ సమావేశంలో పరిశీలిస్తామని కాంగ్రెస్‌వాదులకు కొత్త గౌరవాన్ని పతిపత్తిని ఇస్తాదలస్తున్నామని డాక్టర్ శర్మ అన్నారు

పొరుగు దేశాలతో భారతదేశ సంబంధాలను గురించి పస్తావిసూ పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలను పెంచుకొనడానికి చేసున్న ప్రయత్నాలు సఫలం కాలేదని, పాకిస్తాన్ ప్రధాని భుట్టో పూర్వ పాలకుల అడుగుజాడలే వ్యవహరించదలుస్తున్నారని భారతదేశమనేబూచిని చూపి అంతరంగిక సమస్యల నుండి దేశ ప్రజల దృష్టిని మరల్చదలస్తున్నారని అయన అన్నారు

భారతదేశం సిమ్లా ఒప్పందానికి కట్టుబడి ఉన్నదని పాకిస్తాన్ ప్రధాని తాను అనుసరిస్తున్న తప్పుడు విధానాన్ని గమనించాలని డాక్టర్ శర్మ కోరారు. భారతఅమెరికాల సర్దుబాటు అనగానే పెరుగుతున్నదని అయన అన్నారు.

'సరూప్ పెస్ట్ కంట్రోల్' సిబ్బంది సంఘం

హైదరాబాద్, జూలై 19

డాక్టర్ సరూప్ పెస్ట్ కంట్రోల్ కంపెనీ సిబ్బంది సంఘానికి ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీయుతులు మహమ్మద్ కమరుద్దీన్ (అధ్యక్షులు) లారెన్స్ రిచర్డ (ఉపాధ్యక్షులు) ఎస్.ఎస్ కె టి. బహదూర్ (పధాన కార్యదర్శి) ఎం ఎ. అజ్గరలీ (కోశాధికారి) అబ్దుల్‌హకీం, డి.ఎం. లాజరస్ ఎం.ఎ.అమీరుద్దీన్. ఎం. ఎ. సయీద్, మహమ్మద్‌యూసుఫ్ (కార్యనిర్వాహక మండలి సభ్యులు) డి వెంకటేశం) సలహాదారు

రైతులకుగిట్టుబాటుధరలు నిర్ణయించాలని అభ్యర్థన

విధానసభలో అనధికార తీర్మానంపై అసంపూర్తి చర్చ

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాదు, జూలై 19

పొగాకు, మిర్చి, కనీస ధరల నిర్ణయం కేంద్ర పభుత్వ పరిశీలనలో ఉందని పబ్లిక్ వర్క్స్‌శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు నేడు రాష్ట్ర విధాన సభలో చెప్పారు

సి పి ఐ సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి పతిపాదించిన అనధికార తీర్మానం పై నేడు అసంపూర్తిగా జరిగిన చర్చలో లోక్యం లేసుకొని రైతులకు లాభసాటిగా ఉండే ధరలు లభింపజేయడానికి వారికి వ్యవసాయ పెట్టుబడులు ఎరువులు ఇతర అవసరాలు సమకూర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు సలుపుతున్నదని మంత్రి సభకు హామీ ఇచ్చారు

రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించాలంటే పతిపక్షం కూడా ధరల్ని నిర్ణయించడం అవసరమనీ, కనీసం పతి పక్షాలు కేంద్రంలోనైనా నాగిరెడ్డి లాంటి నిర్మాణాత్మక సూచనలు చేయాలనీ రైతులకు 50 శాతం ధర తక్షణం చెల్లించాలని అవసరమైన రసాయనిక ఎరువులు వ్యవసాయ పరికరాలు, ఇతర జీవనావసర వస్తువులు కంట్రోలు ధరలకు అప్పులు లభించాలని వివిధ బ్యాంకులు తదితర సహకార సంఘాల ద్వారా పరపతిసౌకర్యాలు కల్పించడం ద్వారా రైతాంగాన్ని అత్యధిక వడీలు వసూలు చేసే వడ్డీ వ్యాపారుల బారి నుండి కాపాడాలని పభుత్వాన్ని కోరడం తీర్మానం ఉద్దేశం

వ్యవసాయ ధరల కమిషన్ సిఫారుపై దేశవ్యాప్తంగా ధాన్యం, గోధుమలు, చెరకు ధరలను కేంద్ర పభుత్వం నిర్ణయిస్తుంది కాబట్టి ధరలు నిర్ణయించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగిందేమీ లేదని మంత్రి అన్నారు రైతులకు గిట్టుబాటు ధరలు లభింపజేయడానికి వీలుగా ధరలను నిర్ణయించాలని వ్యవసాయ ధరల కమిషన్‌ను, భారత పభుత్వాన్ని రాష్ట్ర పభుత్వం కోరుతున్నదని కూడా మంత్రి తెలిపారు.

పతిగ్రామంలోనూ గిడ్డంగులు నిర్మించవలసిన అవసరమున్నదని అంగీకరిస్తూ 1.30 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వచేయడానికి వీలైన గిడ్డంగులను అయిదవ పంచవర్ష ప్రణాళికలో నిర్మించడానికి పభుత్వం కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించినదని మంత్రి తెలియజేశారు.

రాష్ట్రానికి ఎరువులు ఇబ్బందిలేకుండా అచ్చంచడానికి కూడా పభుత్వం పయత్నిస్తున్నదని వేగవు అందుబాటులో లేకపోతే రోడు మార్గంగా ఎరువుల రావాణాకు అనుమతించాలని కేంద్రాన్ని రాష్ట్ర పభుత్వం కోరుతున్నదని ఈ విషయంలో కేంద్రం నుండి అనుమతి లభించే అవకాశాలున్నాయని మంత్రి చెప్పారు.

ఎరువుల సరఫరా పంపిణీకి ఇటీవలే కార్డు పద్ధతి పవేశ పెట్టడం జరిగిందని కూడా మంత్రి చెప్పారు రైతులకు దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలను కూడా పభుత్వం ఇస్తున్నదని చెబుతూ వీటన్నిటి దృష్ట్యా సభ్యుడు అనధికార తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని మంత్రి కోరారు

తీర్మానాన్ని పతిపాదించిన శ్రీ ఎం. నాగిరెడ్డి చర్చకు సమాధానమిస్తూ ఇంత వరకు పసంగించిన 20 మంది పభుత్వ పతిపక్ష ఉపసంఘాలకు చెందిన సభ్యులు కూడా తీర్మానానికి అనుకూలంగానే మాట్లాడారని అయినప్పుడు తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని పభుత్వం ఎందుకు కోరుతున్నదో తెలియడం లేదని అన్నారు ధాన్యం సేకరణధర, అమ్మకం ధరల మధ్యనున్న విపరీతమైన తేడాను తగ్గించడానికి పభుత్వం ఏమీ చేయడం లేదని ఆయన విమర్శించారు

పతిపక్షాలు మనుసటిసున్న విధానం ఉత్పత్తిదారుకుగాని వినియోగదారుకు గాని ఎవ్వరికి పయోజన కరంగా లేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

జూన్ మాసాంతంలోగా రైతులకు ఎరువుకార్డులు ఇచ్చివేయగలమని పభుత్వం పకటించినప్పటికి ఇంతవరకు రైతులకు కార్డులు అందలేదని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు బేయగా మీడియం ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి యాదవ్ జోక్యం చేసుకొని కార్డుల పంపిణీలోనూ, గ్రామ కమిటీల ఏర్పాటులోనూ కొంత జాప్యం జరిగినదన్న విషయాన్ని అంగీకరించారు కలెక్టరునుండి కొన్నిస్పష్టీకరణలు కోరడం వల్ల ఆలస్యం జరిగిందని చెబుతూ ఇప్పుడు పని త్వరితగతిన సాగగలదని ఆయన హామీ ఇచ్చారు

శ్రీ నాగిరెడ్డి చర్చకు సమాధానం చెబుతు దగానే సభ రేపటికి వాయిదా పడింది

ఆతకు ముందు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు రైతులకు గిట్టుబాటు ధరలు లభించాలని, గిడ్డంగుల సౌకర్యాలు లభించాలని, ఎరువులు, రుణాలు ఇవ్వాలని కోరారు

శ్రీయుతులు ఎన్ శ్రీనివాసులురెడ్డి (సి డి ఎఫ్. జి దామోదర్‌రావు (ఇండి) ఎన్. వెంకటరత్నం (పిడి) శ్రీ వడ్డి సత్యనారాయణ (సి పి ఐ) శ్రీ సి వి కె రావు (ఇండి) శ్రీమతి జె ఈశ్వరీబాయి ఆర్ పి ఐ) బి వెంకటరెడ్డి (ఇండి) పి సత్యసిరావు (సి పి ఐ చర్చలో పాల్గొన్నారు

నిర్మల్ సమితిలో 5 పంచాయతీలకు సర్పంచ్‌ల ఎన్నిక

నిర్మల్ జూలై 19

నిర్మల్ సమితిలోని ఐదు గ్రామ పంచాయతీలు- జామ్, గుల్మడుగు, గుండంపల్లి, లోహేశ్వరం, లిఖా సర్పంచ్ పదవులకు ఇటీవల ఉపఎన్నికలు జరిగాయి.

జామ్ సర్పంచ్‌గా శ్రీ డి. కిషన్, గుల్మడుగు సర్పంచ్‌గా శ్రీ బుచ్చారెడ్డి, గుండంపల్లి సర్పంచ్‌గా శ్రీ చిన్నారెడ్డి, లోహేశ్వరం సర్పంచ్‌గా శ్రీ రాములు, లిఖా సర్పంచ్‌గా శ్రీ రామానంద్ ఎన్నికైనారు

సమితి విస్తరణాధికారి శ్రీ కిషన్‌రావు ఈ ఎన్నికలు నిర్వహించారు.

'నిఫా' విక్రయ యత్నంపట్ల ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూలై 19

నిజాం సుగర్ ఫ్యాక్టరీకి చెందిన పిప్పర మెంటు చాక్లెటు తయారుచేసే కన్‌ఫెక్షనరీ విభాగాన్ని విక్రయించడానికి జరుగుతున్న యత్నాలను నిరోధించాలని ఈ విభాగం సిబ్బంది సంఘం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది

నష్టం వస్తున్నదని చెప్పి ఈ విభాగాన్ని విక్రయించ జూస్తున్నారనీ ఒక పద్ధతి అనేది లేకుండా చాలా తక్కువమంది సిబ్బందితో ఈ విభాగాన్ని నడుపుతున్నా నీ ఈ విభాగంలో తయారుచేసే "నిఫా" స్వీట్లకు విపరీతమైన పజాదరణవచ్చిందనీ ఈ సీతిలో పెక్కుమంది కార్మికులను ఉద్యోగంనుండి తొలగించి ఆరేసి నెలలపాటు ఉత్పత్తి నిలిపి విభాగాన్ని మూసివేసి బలవంతంగా నష్టాలు తెచ్చిపెట్టారని ముఖ్యమంత్రికి, సమర్పించిన మెమోరాండంలో వివరించారు.

పతినిధివర్గం చెప్పిన అంశాలన్నిటిని శ్రద్ధతో ఆలకించిన ముఖ్యమంత్రి ఆ తరువాత మేనేజ్ మెంటును సంప్రదించి అడిగినట్టు తెలిసినది.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణకు అభ్యర్థన

అనధికారబిల్లు ప్రతిపాదనకు అసెంబ్లీ అనుమతి

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాదు, జూలై 19

కేంద్రచట్టం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో సవరణను సూచించడానికి ఉద్దేశించిన ఒక అనధికార తీర్మాన పతిపాదనకు నేడు రాష్ట్ర విధానసభ అనుమతి నిచ్చినది

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఇ అయ్యపురెడ్డి పతిపాదించదలచిన బిల్లు ఉద్దేశం సెషన్స్ కోర్టులో మాత్రమే విచారించవలసిన కేసుల దాఖలు, దర్యాప్తుకు సంబంధించిన పూర్వపద్ధతిని లా కమిషన్ నిపుణుల సిఫార్సుపై మార్చివేశారని ఏవైనా ఇబ్బందులు వస్తే సర్దిన సమయం వచ్చినప్పుడు దాన్ని సవరించవచ్చునని ఇప్పుడు సభ్యుడు తన బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు

సెషన్స్‌కోర్టుకు కేసు నివేదించడం విచారణ జరపడం సంబంధించినంత మట్టుకు పూర్వపు పద్ధతే కొనసాగుతుందని కొత్తకొత్త పయోగాలు చేయడానికి బాగున్నదాని మార్చవలసిన అవసరం లేదని కొత్త సవరణ వల్ల చాలాఇబ్బందిగా ఉందని శ్రీ అయ్యపురెడ్డి అన్నారు. తాను చాలామంది పముఖ న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తులను, న్యాయశాఖను కూడా సంప్రతించానని అందరూ పాత పద్ధతే బాగుందంటున్నారని కేసు సెషన్స్ కోర్టుకు పోవడానికి ముందు మేజిస్ట్రేటు అభిప్రాయాన్ని పరిశీలనకు పంపే పూర్వపద్ధతే కొనసాగాలంటున్నారని శ్రీ అయ్యపురెడ్డి చెప్పారు.

బిలు పరిపాదనకు అనుమతి నివ్వడాన్ని మంత్రి వ్యతిరేకించగా చాలామంది పతిపక్షసభ్యులతోసహా కాంగ్రెసుసభ్యులు కూడా పతిపాదన స్థాయిలో అధికార బిల్లును వ్యతిరేకించకూడదన్న సంప్రదాయాన్ని సభ పాటిస్తున్నదని అందుచేత మంత్రి వ్యతిరేకించడం భావ్యంకాదని అన్నారు.

సుమారు 45 నిముషాల తర్జన భర్జన తర్వాత మంత్రి తాను బిలు పతిపాదనను వ్యతిరేకించడం లేదన్నారు పసుత సమయంలో బిల్లు అంతగా అవసరమేమోఆలోచించాలనిమా తమే తాను పతిపాదకుడిని సభను కోరుతున్నానని అన్నారు.

వక్ఫ్‌చట్టం సవరణకు రాష్ట్రం సూచన

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, జూలై 19

ముస్లిం వక్ఫ్ బోర్డుకు అధ్యక్షుడు సభ్యులు కాకుండా ఒక పాలనాధికారిని నియమించడానికి వీలుగా పభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించబోతున్నదని సమాచారశాఖ మంత్రి శ్రీ ఇబ్రాహీంఅలీ అన్సారీ నేడు విధానసభలో తెలియపరచారు.

మజ్లిస్ సభ్యుడు శ్రీ సయ్యద్ హసన్ సి. పి. ఐ. సభ్యుడు శ్రీ రజబ్ అలీ అడిగిన పశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

వక్ఫ్‌బోర్డు పదవీకాలం 1978 నవంబర్‌తో ముగిసినదని మంత్రి చెప్పారు కొత్త కమిటీని నేయడానికి ఐదుగు సలహా సంఘం సూచనపై పభుత్వం ఒక పాలనాధికారిని నియమించినది కాని పస్తుత చట్టం పకారంపాలనాధికారిని నియమించడానికి అవకాశంలేదు అందుచేత ఆ అవకాశం కల్పిస్తూ చట్టాన్ని సవరించవలసినదిగా కేంద్రానికి వ్రాయమని మంత్రి చెప్పారు ముస్లిమ్ వక్ఫ్‌ల చట్టం కేంద్రచట్టం గనుక దాన్ని కేంద్రం సవరించాలి ఈ సవరణను పస్తుత సమావేశంలోనే తీసుకువస్తారని అయన అన్నారు.

అంతకుముందు శ్రీ సయ్యద్ హసన్, శ్రీ రజబ్‌అలీ, శ్రీమతి ఈశ్వరీబాయి ఈ బోర్డు అవినీతికి ఆలవాలమైనదని చాలా దవ్వదుర్వినియోగం కూడా జరిగిందని ఆరోపించారు.

హరిజనులకు ఆర్థిక సహాయానికై విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 19

హరిజన బలహీన వర్గాల సేవాసంఘం పతినిధి వర్గం ముఖ్యమంత్రి వెంగళరావును కలసి సమర్పించిన మెమోరాండంలో హరిజనులు బలహీన వర్గాలు చెందిన వారికి లఘుపరిశ్రమలు కుటీర పరిశ్రమలు నెలకొల్పుకోవడానికి సహకార సంఘాలద్వారా ఉదారంగా ఆర్థిక సహాయం చేయాలనీ నివేశన స్థలాలు సత్వరం కేటాయించాలని ఇళ్ళు నిర్మించు కోవడానికి ఆర్థిక సహాయం చేయాలనీ కోరారు. ఈ కోర్కెలను సానుభూతితో పరిశీలించి తగు తర్వ గైకొంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పతినిధి వర్గానికి సంధ్యాధ్యక్షుడు శ్రీ పి. రాజలింగం నాయకత్వం వహించారు.

పరిశ్రమల అభివృద్ధికి చర్యలపై మంత్రి వివరణ

(1వ పేజీ తరువాయి)

పథకంక్రింద మరికొన్ని ఇతర ప్రాంతాలు చేర్చి పతిపాదనగాని ఈ విషయంలో నిరక్షరాస్యుల విధానాలను మార్చి పతిపాదనగాని పస్తుతం ఏదీలేదనికేంద్ర పభుత్వం తెలియజేసింది. కేంద్ర పభుత్వం పథకం కింద మరికొన్ని పాంతాలను చేర్చే విషయాన్ని పరిశీలించినపుడు, ఇందు నిమిత్తం అందిన వివిధవిజ్ఞప్తులనుదృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పభుత్వం కేంద్ర పభుత్వానికి తమ సిఫారసులు పంపగలదు ఈలోగా పారిశ్రామిక వేత్తలు ఈ పథకం పయోజనాలను సంపూర్ణంగా ఉపయోగించుకుని పకటిత పాంతాలలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రాగలరని ఆశించడం జరుగుతున్నది ఈ విషయంలో సాధ్యమైనంత సహాయం వారికి అందజేయడానికి రాష్ట్ర పభుత్వం సిద్ధంగా వున్నది

"పరిశ్రమలశాఖ అమోదించిన 10 ఉపాధికల్పన పథకాలు కింద క్రిందటి యేడాది 73.74, 11,095 మందికి స్వయంఉపాధి అవకాశాలు ఏర్పడాయి"

పరిశ్రమల అవకాశాలు

పరిశ్రమల అభివృద్ధి కోసం తీసుకొంటున్న చర్యలను వివరిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పరిశ్రమల ఎంపికకు పధానంగా సానిక వనరులపై ఆధారపడి ఉండటం, ఉద్యోగావకాశాలు కల్పించేవిగా ఉండటం, అన్నవి పధాన సూత్రాలుగా ఉన్నాయి. కనుక పరిశ్రమల శాఖ రాష్ట్రంలోని వేర్వేరు పాంతాలలో, వివిధ పెట్టుబడి మొత్తాలతో అభివృద్ధిచేయదగిన పరిశ్రమల జాబితా రూపొందిస్తున్నది ఇందుకుగాను అభివృద్ధి సంస్థలతోను లఘు పరిశ్రమల సేవా సంస్థతోను, విస్తరణ శిక్షణ సంస్థతోను సంప్రదించటం జరుగుతున్నది ఈ సందర్భంగా రాష్ట్రంలోని పారిశ్రామికావకాశాల సర్వే నిమిత్తం భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు చేసిన బృందం వారి నివేదిక పయోజనకరంగా ఉండగలదు. ఈ నివేదిక త్వరలో విడుదల చేయబడగలదని భావించబడుతున్నది చిన్నతరహా పరిశ్రమలకు పాజెక్టు కన్సల్టెన్సీ సేవలను లభ్యం చేయడానికి వీలుగా తన యంత్రాంగాలను పునర్వ్యవస్థీకరించాలని కూడా ఈ శాఖ యోచిస్తున్నది.

"పారిశ్రామిక పాతిపదిక సువిశాలమైనదిగా లేకపోవటం, పధాన వసతులు తగినంతగా లేకపోవటం రాష్ట్రంలో పరిశ్రమల పెరుగుదలకు అవరోధంగా ఉన్నదని గౌరవనీయ సభ్యులకు తెలుసు తత్ఫలితంగా ఇప్పటివరకు జరిగిన పారిశ్రామికాభివృద్ధి ఏవో కొన్ని పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమై వున్నది. పెట్టుబడి సబ్సిడీకి సంబంధించిన కేంద్ర పథకాన్ని పవేశపెట్టడంలోను, ఆంధ్రపదేశ్ పారిశ్రామిక వసతుల సంస్థ స్థాపనతోను, ఈ పరిస్థితి త్వరలో చక్కబడి రాష్ట్రంలోని వెనుకబడిన పాంతాలకు పరిశ్రమలు ఆకర్షితం కాగలవని ఆశించబడుతున్నది అప్పుడు వివిధ పాంతాల పారిశ్రామిక సమతుల్యాభివృద్ధి అన్న పభుత్వ విధాన లక్ష్యం నెరవేరగలదు".

కేంద్ర రంగం పరిశ్రమల పగతిని పస్తావించి, గత సంవత్సరం విశాఖపట్నం గణనీయంగా జరిగిందని మంత్రి అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి సంస్థ సహకారంతో, వర్తమాన సంవత్సరం 1974-75లో ఎర్పడే వివిధ పరిశ్రమలకు సంబంధించిన పగతి కార్యక్రమాల్ని గురించి ఆయన ఇలా వివరించారు:

కర్నూలులో రూ 30 కోట్ల ఖర్చుతో ఏర్పాటు కానున్న గుజ్జు, పేపరు మిలు రాయలసీమలో నెలకొల్పునున్న మొట్టమొదటి పెద పరిశ్రమగా వుండబోతుంది మిల్లులో దాదాపు 2000 మందికి నేరుగా ఉద్యోగవసతి కల్పించడమే కాకుండా అడవులకు సంబంధించిన పనిలో మరో 6000 మందికి ఉపాధి సౌకర్యం కల్పించడం జరుగుతుంది.

తెలంగాణా పాంతంలో రూ. 5 కోట్ల ఖర్చుతో సీలు బిలెట్ పాజెక్టు

తెలంగాణా పాంతంలో రూ. 3 కోట్ల వ్యయంతో ఏర్పాటుకానున్న స్పాంజి ఐరెను ప్లాంటు భారతదేశం మొత్తంమీద ఈతరహా వాటిలో ఇదే మొదటిది అవుతుంది. దీని ద్వారా కొత్త సాంకేతిక విధానం పవేశపెట్టబడుతున్నది. దీనివల్ల మున్ముందు ఎన్నో పయోజనాలు చేకూరగలవు. సానికంగా లభ్యమవుతున్న తక్కువ నాణ్యతగల ఇనుమును ఉపయోగించి

ఉద్ధమ్‌సింగ్ అస్థికలు ఢిల్లీనగరానికికొనిరాక

న్యూఢిల్లీ, జూలై 19 (పి టి ఐ)

జలియన్‌వాలాబాగ్ మారణహోమానికి బాధ్యుడైన అప్పటి పంజాబ్ గవర్నర్ సర్ మైకెల్ ఓడయ్యర్‌ను చంపి 34సంవత్సరాల క్రితం చిదనప్పుడు చిందిసూ ఉరికంబానికెక్కిన అమరవీరుడు ఉద్ధమ్‌సింగ్ అస్థికలను తేవడానికి తెచ్చారు

ఈరోజు తెల్లవారుజామున ఈ అస్థికలు ఇక్కడికిపచ్చినప్పుడు స్వాగతమివ్వడానికి చానపడుతున్నా సరుకుచేయక విమానాశ్రయంలో పదువురు ప్రముఖులు వేచి ఉన్నారు.

అస్థికలుకల పేటికను ఎయిరిండియాకు చెందిన జంబో విమానంలోనుండి క్రిందకు తెస్తున్నప్పుడు అక్కడ పోగైన పదువురు స్త్రీలు, పిల్లలు "ఉద్ధమ్‌సింగ్ అమర్‌రహే" అని నినాదాలు చేశారు పంజాబ్ రెవెన్యూ మంత్రి ఉమావోసింగ్, పార్లమెంట్ సభ్యులు ఎం. జి గిల్, జనరల్ మోహన్ సింగ్ మొదలైనవారు ఉన్నారు.

సేట్ గోవిందదాస్ ప్రభృతుల మృతికి ఎ.ఐ.సి.సి సంతాపం

న్యూఢిల్లీ, జూలై 19 (పి టి ఐ)

28 మంది కాంగ్రెస్ వాదుల మృతికి సంతాపం వ్యక్తం చేసూ అఖిల భారత కాంగ్రెస్ మహాసభ నేడిక్కడ ఒక తీర్మానం ఆమోదించింది.

కలకత్తాలో 1933లో జరిగిన ఎ ఐ సి. సి. సమావేశాలకు అధ్యక్షత వహించిన శ్రీమతి నెల్లిసేన్ గుప్త, రాజస్థాన్ ముఖ్యమంత్రి బర్కతుల్లా ఖాన్, ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు, హిందీ విద్వాంసుడు సేఠ్ గోవిందదాస్ తదితర కాంగ్రెస్ వాదుల మృతికి సంతాపసూచకంగా సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఎస్.ఎస్.సి. పత్రాలుదిద్దే టీచర్ల పారితోషికం హెచ్చిస్తూ ఉత్తర్వులు

హైదరాబాదు జూలై 19

ఎస్. ఎస్ సి. పరీక్ష పత్రాలు దిద్దే టీచర్లకు ఇచ్చే పారితోషికాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణా టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. గోపాల్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు. కొత్త ఉత్తర్వు ప్రకారం టీచరు దిద్దే ప్రతి పరీక్షాపత్రానికి 60 పైసల వంతున పారితోషికం లభిస్తుంది.

సీతాఫలమండి యువజన సంఘం

సికింద్రాబాద్, జూలై 19

సీతాఫలమండి యువజన సంఘానికి ఈ క్రిందివాడు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎం. యాదగిరిరావు (అధ్యక్షుడు) ఎన్. శ్రీనివాసరావు (కార్యదర్శి) సి. బాలరాజ్ (కోశాధికారి) ఎన్ బి. సత్యనారాయణ, ఆర్. కృష్ణారావు కార్యనిర్వాహకమండలి సభ్యులు)

అమ్మకం

స్టాండర్డ్ 20, వ్యాన్ అమ్మకానికి వున్నది

సంప్రదించండి:

పి. రామానందషెనాయ్ అండ్ కంపెని,

పీరజాలా, హైదరాబాద్-12 ఫోన్ 46807

21-7-74 ఆదివారం ఉదయం 10 గంటలకు బాదర్‌ఘాట్‌లో సిటీ మోడల్ ప్రైమరీ స్కూల్ వద్ద

ఆభరణాల వేలం

మమారు 618 చ గజముల వి స్తీర్ణ లో వున్నట్టి బిల్డింగ్ నెం: 16-6-49 కిరాయి నెలకు రు: 500/- 4 లెండంతస్తుల మరీలతో సహా భాగాలలోగాని లేదా లాట్‌లో గాని వేలం చేయబడును

ఎస్టేట్ సేల్స్

(రిటిర్డ్, న్యూ ప్యారడైజ్‌లాడ్జిలోపల మోజంజాహీమార్కెట్ హైదరాబాద్ ఫోన్: 61891

నెం. 3423 74/C3 తేదీ: 11.7.74

ప్రకటన

మొహతీమీమ్, అబ్కారీ కార్యాలయము జిల్లా నిజామాబాద్

ఈ జిలా 1974-76 (1884 ఫసి) అబ్కారీ శిలు మరియు సారాయి దుకాణములు వారాంతపు తేదీ: 23-7-74 నుండి 6-8-1974 వరకు టౌన్ హాలు నిజామాబాదులో జరుగగలవు వారాంతపు పాల్గొనదలచిన సభ్యులు మొహతీమీమ్ అబ్కారీ కార్యాలయము జిలా నిజామాబాద్ నుండి తమకు తెలిసిన వివరములు తెలిసికొనవచ్చును

ఇట్లు

మొహతీమీమ్ అబ్కారీ

జిల్లా నిజామాబాద్.

(DIPR&T-363/74)

హెడా దంపతులకు తామ్రపత్రాలు

హైదరాబాద్, జూలై 19

భారత స్వాతంత్ర్యసమరంలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీ వాకిచర్ల దేవేందర్ హెడా, ఆయన సతీమణి శ్రీమతి భాగ్యలక్ష్మి హెడాలకు నిన్న ఇక్కడ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ శ్రీ కె ఎస్ ఆర్. మూర్తి తామ్రపత్రాలు బహూకరించారు శ్రీ హెడా దంపతులను ఈవిధంగా గౌరవించే అవకాశం కలగటం తన అదృష్టమని కలెక్టర్ అన్నారు.

మోస్రాస్కూలుఎస్.ఎస్.సి విద్యార్థులందరి ఉత్తీర్ణత

నిజామాబాద్, జూలై 19

నిజామాబాద్‌జిల్లా మోస్రా బ్లాక్ పరిషత్ హైస్కూలు నుండి 1974 ఏ ప్రిల్‌లో జరిగిన ఎస్. ఎస్. సి పరీక్షలకు హాజరయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులైనారు ఈ స్కూలు నుండి 13 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారు వారిలో ఆరుగురు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు.

మిజో తిరుగుబాటు నాయకుడు డేంగాకు పాకిస్తాన్ ప్రోత్సాహం

ఢాకా, జూలై 19 (పి టి ఐ)

ప్రస్తుతం పాకిస్తాన్‌లోని కరాచీలోఉన్న మిజో తిరుగుబాటు నాయకుడు లాల్‌డేంగా త్వరలో మిజోరామ్‌లోని తన స్వస్థావరానికి వెళ్ళవచ్చునని "బంగ్లాదేశ్ ప్రెస్" పత్రిక ప్రకటించినది.

మిజోతిరుగుబాటుదారులు లాల్‌డేంగాకు పంపిన ఒక సందేశంలో దేశానికి తిరిగి వచ్చి తమకు నాయకత్వం వహించవలసినదిగాకోరినట్లు ఆ వార్తలో ఉంది. లాల్‌డేంగా అనుయాయులు ప్రస్తుతం గెరిలా యుద్ధతంత్రంలో శిక్షణ పొందుతున్నారు.

పాకిస్తాన్ దౌత్యాధికారులు తిరుగుబాటు దార్ల సందేశాన్ని లాల్‌డేంగాకు చేరవేయడంలో ప్రముఖపాత్ర వహించారు. మిజో నేషనల్ వంట్ అనే పేరుగల తిరుగుబాటు సంస్థకు అధ్యక్షుడినని చెప్పుకొంటున్న హల్నామాకోల్ని ఈ మధ్య కుట్టో పెకింగ్ వెళ్ళినప్పుడు చైనా రాజధానిలో ఉన్నాడు. అప్పుడు ఈ తతంగమంతా జరిగినట్టు ఆ వార్తలో ఉన్నది. కోల్ని ఇప్పుడు తిరిగి స్వస్థావరాన్ని చేరుకున్నాడు.

కోల్ని మిజోరామ్ ప్రభుత్వంతో మరో వంక శాంతి చర్చలు కూడా సాగిస్తున్నాడు. పరానా, ఐజాల్ అనేరెండు బోట్లలో ఈ చర్చలు సాగాయి కాని ఫలితం ఏదీ కలుగలేదు.

మంథెన ఆలయంలో కుంభాభిషేకం

మంథెన, జూలై 19

వర్షాలకోసం శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అష్టోత్తర శతకలశ మహాకుంభాభిషేకం జరిగింది. శ్రీ జగన్నాథాచారి అష్టోత్తర పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ప్రజలు 280 కొబ్బరికాయలు కొట్టారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాదు, జూలై 19

